ఏపీపీఎస్సీ రాత పరీక్ష కు 611 మంది హాజరు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్ : జిల్లాలో మంగళవారం నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఈపరీక్షలకు మొత్తం 911 మంది అభ్యర్థులకు గాను 611 (67.07%) మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు.0జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగాయని, 911 అభ్యర్థులకు గాను 611 అభ్యర్థులు హాజరయ్యారని వెరసి మొత్తం 67.07% హాజరయ్యారని, 300 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, త్రాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు. వేసవి ఎండల దృష్ట్యా పరీక్షలు రాసే విద్యార్థులు అస్వస్థకు గురికాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 7మే , 2025

8 పేజీలు

రెవెన్యూ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలి

జిల్లా ఇన్ చార్జ్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి.

విశాలాంధ్ర- చిత్తూరు: రెవిన్యూ శాఖలో క్షేత్రస్థాయి సిబ్బంది చిత్తశుద్ధి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం చిత్తూరు డిడిఆర్సి సమావేశానికి హాజరైన మంత్రి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రీవెన్స్ లో రెవెన్యూ సమస్యలే వస్తున్నాయని తెలిపారు. రెవిన్యూ శాఖలోని క్షేత్రస్థాయి సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తే ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించే అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులపాటు ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, అయినా నేటికీ జిల్లా స్థాయిలో జరిగే గ్రీవెన్స్ లో ఎక్కువగా భూ సమస్యలే రావడం విచారకరమన్నారు. ఈ సమస్యలు పూర్తిగా పరిష్కారం కావాలంటే తాసిల్దార్ కార్యాలయంలోని క్షేత్రస్థాయి సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే చిత్తూరు జిల్లా ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడంతో ఈ జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు అధికార యంత్రం కృషి చేయాలి అన్నారు. డి డి ఆర్ సి లో వచ్చిన ప్రధాన సంస్థలైన తాగునీరు తోపాటు మామిడికి గిట్టుబాటు ధర కల్పించే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.

ఎబి బర్ధన్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి : తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏ బి బర్ధన్ కాలనీలో మౌలిక వసతులైన రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు శాశ్వత త్రాగునీరు సమస్య లు పరిష్కరించి పేదలను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు డిమాండ్ చేశారు మంగళవారం ఉదయం 6 గంటలకే చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే నాని గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామపం చాయతీ పరిధిలోని ఏపీ బర్ధన్ కాలనీలో సుమారు 75 కుటుంబాలు

2

జిల్లాలో భూగర్భ జలాలు పెంపుకు కృషి చేయండి

మామిడికి గిట్టుబాటు ధర కల్పించండి - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరు మారాలి

డిడిఆర్సి సమావేశంలో నేతలు

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లాలో భూగర్భ జలాలు పెంపుకు కృషి చేయడంతో పాటు, ఈ సీజన్ లో మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో ప్రస్తావించారు. మంగళవారం చిత్తూర్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నిధులను అన్ని వర్గాలకు సమానంగా పంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చిత్తూరు ఎంపి ప్రసాద్ రావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు ఆస్పత్రిని అపోలో ఆసుపత్రికి లీజుకి ఇచ్చిన నేపథ్యంలో చిత్తూరు ఆసుపత్రిలో నిబంధన మేరకు అపోలో సంస్థ అన్ని కార్యక్రమాలు చట్ట ప్రకారం చేపట్టిందా లేదా అన్న విషయాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిసిహెచ్ఎస్ లు పరిశీలించారని ప్రశ్నించారు. ప్రభుత్వపరంగా కోట్లాది రూపాయలు వైద్యశాఖకు కేటాయిస్తున్న సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందలేదని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల చిత్తూర్ ఆస్పత్రిలో మహిళ మృతి చెందిన విషయం జిల్లాలో కలకలం రేకెత్తించిందని, విషయంగా విచారణ జరిపారా అని అధికారులను నిలదీశారు. పూతలపట్టు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం కోసం నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వ వైద్యశాలల్లో రోగుల సంఖ్య ఎంత మేర పెరిగింది అన్న విషయాన్ని ప్రస్తావించగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నుంచి స్పష్టమైన సమాధానం లేకపోవడంతో ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. చిత్తూరు ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం

2

మొదటి స్థానానికి కృషి చేయాలి

వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ చీఫ్ సెక్రటరీ, ఇన్చార్జ్ జోనల్ ఆఫీసర్ కృష్ణ బాబు

జిల్లా అభివృద్ధిలో అధికారులు కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్ : రాష్ట్రంలో తిరుపతి జిల్లా స్థూల జాతీయోత్పత్తిలో మూడవ స్థానంలో ఉంది రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి వచ్చేలా కృషి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఇన్చార్జ్ జోనల్ ఆఫీసర్ ఎం.టి కృష్ణ బాబు తెలిపారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాల అమలుపై కృష్ణ బాబు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన పారిశ్రామికవేత్తలకు తిరుపతి జిల్లాలో ఉన్న వనరులు, అవకాశాల గురించి తెలియజేసి పరిశ్రమలు నెలకొల్పేలా ఆకట్టుకోవాలన్నారు. జిల్లాలో హోటల్ టూరిజం, మెడికల్ టూరిజం కేరళ తరహాలో మన జిల్లాలో కూడా నెలకొల్పడానికి అవకాశాలు

2లో

వెదురుకుప్పం లో వరి రైతు "వర్రీ"

▶ధాన్యం తూకాల్లో మోసం ▶కొనుగోళ్ల లో సిండికేట్ ▶పట్టించుకోని యంత్రాంగం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోగా దళారీలు చెప్పిందే రేటు గా విక్రయించాల్సిన పరిస్థితి దాపురించింది.కాగా తూకాల్లో అడ్డగోలుగా మోసాలకు పాల్పడుతున్న దారుణం.పెట్టుబడులు భారంతో అంతంతమాత్రం గా అయినా ఆదాయం పై ఆశలు పెట్టుకున్న వ్యవసాయ జూదరికి నష్టాల ఓటమి తప్పని దయనీయం.అసలేం జరుగుతోందంటే....మండలంలో 2024-25 రబీ సీజన్ కు సంబంధించి సుమారు 1500 ఎకరాలు వరి పంట సాగు చేశారు.ఈక్రమంలో

వరి ధాన్యం 81 కేజీలు బస్తా 1400 రూపాయిలకే రైతులవద్ద వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు.మిల్లర్లతో దళారీ వ్యాపారులు కుమ్మక్కై సిండికేట్ అయ్యి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ప్రచారం లో ఉంది.ఇదంతా ఒక ఎత్తైతే తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారని రైతులు

2

ఎబి బర్ధన్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి) వారు నివసిస్తున్నారని వీరందరూ కూడా నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని ఇళ్లల్లో పాచి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని ఇలాంటి పేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సూచించారు ఈ పేదల కాలనీకి వీధిలైట్లు లేకపోవడంతో వేసవికాలం కావడం వలన ఎండలకు తట్టుకోలేని విష సర్పాలు తేళ్ళు, జెర్రెలు పిల్లలకు వచ్చేస్తున్నాయని ఇళ్లల్లో నుంచి ఈదల్లే కూడా రాలేను పరిస్థితులలో అక్కడ జనం బతుకుతున్నారని అందుకోసం తక్షణమే ఈది లైట్లు వేసి ఆ చీకటి కాలనీకి వెలుగులు నింపాలని డిమాండ్ చేశారు 15 ఏళ్లుగా నివాసం ఉంటున్న కాలనీకి కనీసం రోడ్లు డ్రైనేజీ శాశ్వత త్రాగునీరు సమస్య పరిష్కరించకపోవడం గత ప్రభుత్వం చేసిన తప్పేదేమేనని నేడు వచ్చినటువంటి ప్రభుత్వం అలాకాకుండా పేదలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే పద్ధతులలో ఉండాలని సూచించారు చంద్రగిరి శాసనసభ్యులు నాని గారు స్పందిస్తూ మీ కాలనీకి తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని రెండు నెలల కాలంలో రోడ్లు త్రాగునీటి శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే గారి హామీతో పేదలందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఊపిరి పీల్చుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ శాఖ కార్యదర్శి ఎం రామకృష్ణ సహాయ కార్యదర్శి సునీల్ కాలనీ కమిటీ సభ్యులు రాము లక్ష్మీ నాగేంద్ర కవిత దుర్గమ్మ శివ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో భూగర్భ జలాలు పెంపుకు కృషి చేయండి

(మొదటి పేజీ తరువాయి) ప్రత్యేకంగా నిధులు కేటాయించిన వాటిని ఖర్చు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని అధికారులను నిలదీశారు. ఇకనైనా తమ పనితీరు మార్చుకొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పూతలపట్టు ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో నీటి ఆధారమైన వరి చెరకు పంటల సాయి విస్తీర్ణం తగ్గినా భూగర్భ జలాలు పెరగకపోవడం దారుణమని తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి భూగర్భ జలాలు పెంపుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. చిత్తూరు ఎంపీ , పూతలపట్టు ఎమ్మెల్యే లు మాట్లాడుతూ జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పూతలపట్టు నియోజకవర్గంలో ప్రాంతంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని వెంటనే అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ప్రధాన వాణిజ్య పంట అయిన మామిడికి గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోవాలని, అలాగే తిరుమల తిరుపతి దేవస్థానానికి పాఠశాలలకు మామిడి జ్యూస్ ను అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో మామిడి కి రీ చర్చ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేస్తే కొంతవరకు మామిడి రైతులకు ఉపకారంగా ఉంటుందన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ ఇటీవల గాలి వాన కారణంగా మామిడి పంటకు తీవ్ర నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. జగమర్ల నుంచి చంద్రగిరి సమీపంలోని అయితే పల్లి వరకు తరచూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అలాగే ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసే విధంగా తక్షణమే అధికార యంత్ర రంగం స్పందించాలని పూతలపట్టు ఎమ్మెల్యే తో పాటు చిత్తూరు ఎంపీ సూచించారు. ఈ సమావేశంలో జెసి విద్యాధరి, డి ఎఫ్ ఓ భరణి పాల్గొన్నారు. అయితే జిల్లా పరిధిలోని పుంగనూరు గంగాధర్ నెల్లూరు పలమనేరు ఎమ్మెల్యేలు ఈ సమావే శానికి హాజరు కాలేదు. ఈ సమావేశంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మొదటి స్థానానికి కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి) ఉన్నాయన్నారు. కాబట్టి ఆదిశగా తిరుపతి జిల్లాలో కూడా మెడికల్ టూరిజంను తిరుపతి జిల్లాలో అభివృద్ధి పరిచేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షించారన్నారు. ముఖ్యంగా తిరుపతి జిల్లాలో మెడికల్ టూరిజం, లీజర్ టూరిజం, స్పిరిచ్యువల్ టూరిజం అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తున్నారని అన్నారు. సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి ఎస్సి, ఎస్టి వారు లబ్ధి పొందేలా చూడాలని తెలిపారు. జిల్లాలో పరిశ్రమలకు అనుగుణంగా అధునాతన నైపుణ్య శిక్షణ ఇచ్చి నైపుణ్య అభివృద్ధిని పెంచుకునేలా మెలకువలను పాటించాలని తెలిపారు. పరిశ్రమలకు తగ్గ మ్యాన్ పవర్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. హార్వెస్టింగ్ అనే అధునాతన సాంకేతికను ఉపయోగించి పంట దిగుబడిలో అధునాతన పద్ధతులను పాటిస్తూ పంట దిగుబడులను పెంచుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన సలహాలను తప్పకుండా పాటిస్తు, ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేలా జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, మునిసిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, సూళ్లూరుపేట, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డిఓలు కిరణ్మయి, రామ్మోహన్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం లో వరి రైతు "వర్రీ"

(మొదటి పేజీ తరువాయి) టి కే యం పురం,పచ్చికాపల్లం, టీఆర్ పురం ఇంకా పలు ప్రాంతాల్లో వరి ధాన్యం వ్యాపారులు 4 కేజీల నుంచి 6 కేజీల వరకు తూకాల్లో మోసాలకు పాల్పడ్డారని రైతులకు,వ్యాపారులకు మధ్య గొడవలు జరిగినట్లు తెలిసింది.పంచాయితీ తో సర్దుబాటు చేసినట్లు సమాచారం.వరి రైతులు గిట్టుబాటు ధర లేక ఓ వైపు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు తూకాల్లో మోసాలకు గురవుతున్నామని ఆరోపిస్తున్నారు.ఈ ఏడాది వరిపంట రైతులకు పంట దిగుబడి అంతంతమాత్రం గా ఉన్న పెట్టుబడులను కూడా సొమ్ము చేసుకోలేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.ప్రభుత్వం రైతుల నుంచి గిట్టుబాటు ధరకు కొనుగోలు చెయ్యలేక పోగా,రైతులు దళారీల ఆగడాలకు నష్టాలకు అమ్మి అప్పులపాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యాపారుల ఆదాయమే పరమావధిగా మోసాలకు పాల్పడుతున్నారని రైతులు చెబుతున్నారు.ఎటువంటి అనుమతులు లేని వరి ధాన్యం వ్యాపారులు కొందరు తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిని సంబంధిత అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తిరుచానూరు అమ్మవారి ఆలయంలో

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

మే 11 నుండి 13వ తేదీ వరకు వసంతోత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు. అనంతరం ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మే 11 నుండి 13వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు జరుగనున్నాయి. ఇందుకోసం మే 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు. భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. ఉత్సవాల్లో భాగంగా మే 12వ తేదీ ఉదయం 9.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంతోత్సవాలు జరిగే మూడు రోజులు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఈ ఉత్సవాల కారణంగా మే 11 నుండి 13వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ అర్చకులు బాబు స్వామి, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ జీ.రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుబ్బరాయుడు, ప్రసాద్, ఏవీఎస్వో జీ.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ సీఐ గోపి హెచ్చరించారు. శ్రీకాళహస్తి పట్టణం జీకేరెడ్డి కాలనీ సమీపంలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న నలుగురు వ్యక్తులను మంగళవారం ఆయన అదుపులోకి తీసుకున్నాడు. ఈ సందర్భంగా సీఐ గోపి మాట్లాడుతూ... బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇలా సేవించే వారిని చట్టపరంగా శిక్షిస్తామన్నారు. పట్టణ పరిధిలో ఎక్కడా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణవనం శ్రీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మే 11 నుండి 19వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. మధ్యాహ్నం 3 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీధర్ భట్టాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజూ ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :తేదీ : 11-05-2025ఉదయం ధ్వజారోహణం రాత్రి పెద్దశేష వాహనం12-05-2025ఉదయం చిన్నశేష వాహనంరాత్రి హంస వాహనం13-05-2025ఉదయం సింహ వాహనంరాత్రి ముత్యపుపందిరి వాహనం14-05-2025ఉదయం కల్పవృక్ష వాహనంరాత్రి సర్వభూపాల వాహనం15-05-2025ఉదయం మోహినీ అవతారంరాత్రి గరుడ వాహనం16-05-2025ఉదయం %-% హనుమంత వాహనంరాత్రి గజ వాహనం17-05-2025 ఉదయం సూర్యప్రభ వాహనంరాత్రి చంద్రప్రభ వాహనం18-05-2025ఉదయం రథోత్సవంరాత్రి అశ్వవాహనం, కల్యాణోత్సవం 19-05-2025 ఉదయం చక్రస్నానంరాత్రి ధ్వజావరోహణంమే 18వ తేదీ రాత్రి 8.30 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. రూ.1000 చెల్లించి గృహస్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డు, ఒక వడ, కుంకుమ బహుమానంగా అందజేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

సత్యవేడులో అధికార అనిశ్చితిని తొలగించండి

వెనుకబడిన సత్యవేడును అభివృద్ధిలో పట్టా ఎక్కించాలని ప్రజల అభ్యర్థన

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గంలో గత ఏడు నెలలుగా అధికార అనిచ్చితి కొనసాగడంతో నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.పైగా అధికార అనిచ్చితితో వెనుకబడిన ప్రాంతమైన సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధివైపు అడుగులు పడడం లేదు.ఈ నేపథ్యంలో మే 7వ తేదీన నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడుకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ,ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ వస్తునందువల్ల నియోజకవర్గ ప్రజల్లో ఆశలు చిగురించాయి.ప్రస్తుతం సత్యవేడు నియోజకవర్గంలో కొనసాగుతున్న అధికార అనిచ్చితి తొలగింపుపై దృష్టి సారించాలని నియోజకవర్గ ప్రజలు అభ్యర్థిస్తున్నారు. గత ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు పాతర వేయడంతో రాష్ట్రంలో గత ఏడాది టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టింది.ఇక్కడ ఎమ్మెల్యేగా కోనేటి ఆదిమూలం అధికార పగ్గాలు చేపట్టారు. అయితే గత ఏడాది సెప్టెంబర్లో ఎమ్మెల్యే ఆదిమూలం కెవిబి పురం మండలానికి చెందిన ఓమహిళతో సన్నిహితంగా ఉండటంపై మీడియా ముందు వీడియోలు బయట పెట్టడం,అన్ని చానల్లో ప్రసారం కావడం,పత్రికల్లో సైతం ప్రచురితమయ్యాయి.దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీన్ని సీరియస్గా తీసుకున్నారు. ఈ కారణంగా రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అప్పటికప్పుడే ఎమ్మెల్యే ఆదిమూలంను టిడిపి పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.అయితే అప్పటినుంచి నియోజకవర్గంలో అధికార అనిచ్చితి నెలకొన్న నేపథ్యంలో దీన్ని ఆసరా చేసుకొని టిడిపి నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు,సమన్వయకర్త డాక్టర్ శ్రీపతి బాబు స్థానికంగా కొన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో,పార్టీ కార్యక్రమాల్లోనూ హాజరవుతూ వచ్చారు.ఇదే సందర్భంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణలోనూ గ్రూపుల వారీగా నిర్వహించడం జరిగింది. పైగా గత సార్వత్రిక ఎన్నికల్లో సత్యవేడుకు సంబంధించి కొందరు టిడిపి నాయకులు ఇక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన రమేష్ బాబు పంచన చేరి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.వీరు ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆదిమూలం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించి చివరకు ఇండిపెండెంట్ అభ్యర్థి రమేష్ బాబు గూటిలో చేరి బాహటంగా ప్రచారం నిర్వహించడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది.అయితే ప్రస్తుతం వీరందరూ తామే అసలు సిసలైన కార్యకర్తలు నాయకులు అంటూ టిడిపి పంచన చేరి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇదిలా ఉండగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పై విధించిన సస్పెన్షన్ను తొలగించాలని మూడు నెలలు క్రితమే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కొందరు కార్యకర్తలు ఆందోళన సైతం నిర్వహించారు. అయితే ఈ విషయంలో ఇప్పటివరకు టిడిపి హైకమాండ్ ఎలాంటి సంకేతకాలు ఇవ్వకపోవడం గమనార్హం. కానీ సస్పన్స్ తర్వాత కొంతకాలం నిశ్శబ్దంగా ఉన్న ఎమ్మెల్యే ఆదిమూలం తిరిగి ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.అయితే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తయిన నియోజకవర్గంలో అభివృద్ధి ఒక్క అడుగు కూడా పడలేదు.ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనూ ఎమ్మెల్యే ఆదిమూలం పలు సమస్యలను లేవనెత్తిన అభివృద్ధి పట్టాలెక్కడంలో కార్యరూపం దాల్చడం లేదు.ఈ క్రమంలోనే మండలంలో దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి సర్వేలకే పరిమితం అవుతుంది తప్ప కార్యాచరణ నోచుకోవడం లేదు. దీంతోపాటు టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి రెండుసార్లు భూమి పూజ జరిగిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాగా మారింది. పైగా టిటిడి కళ్యాణమండపం నిర్మలం జరుగుతుందో లేదో అన్న అనుమానాలు కూడా స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల రాష్ట్ర మంత్రి నారా లోకేష్ వైపు నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు. వెనుకబడిన ప్రాంతమైన సత్యవేడును అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించడంతోపాటు అధికారా న్చిచ్చితిని తొలగింపుకు సంబంధించి ఫుల్ స్టాప్ పెట్టడానికి మంత్రి నారా లోకేష్ చొరవ చూపాలని నియోజవర్గ ప్రజలు కోరుతున్నారు.

అపార్ట్మెంట్పై నుండి పడి వాచ్మెన్ మృతి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గార్డెన్ అపార్ట్మెంట్లో గత ఐదేళ్లుగా వాచ్మెన్గా పనిచేస్తున్న వ్యక్తి ఆరవ అంతస్తు నుంచి సోమవారం అర్ధరాత్రి కాలుజారి కింద పడటంతో మృతి చెందాడు. పోలీసుల సమాచారం మేరకు.. రేణిగుంట మండలం అన్నసామిపల్లికి చెందిన మునిశేఖర్ (32) ఐదేళ్లుగా గార్డెన్ అపార్ట్మెంట్లో వాచ్మెన్గా పనిచేస్తూ 6వ అంతస్తులోని పెంట్ హౌస్లో కాపురం వుంటున్నాడు. మునిశేఖర్ భార్య రోజావతి అక్కడే స్వీపర్గా పనిచేస్తుండగా వీరికి ఇద్దరు పిల్లలు. తరచుగా మద్యం సేవించే వాచ్మెన్ మునిశేఖర్ మద్యం మత్తులో ఆరవ అంతస్తు నుంచి కింద పడ్డాడు. ఆ వెంటనే అపార్ట్మెంట్ వాసులు అతనిని చికిత్స నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుని తల్లిదండ్రులు ఇప్పటికే చనిపోవడంతో అతనికి భార్య పిల్లలు తప్ప ఎవ్వరు లేరు. మృతుని భార్య రోజావతి ఫిర్యాదు మేరకు తిరుపతి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

అపరిశుభ్రతకు నిలయం మండల కేంద్రం

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో అపరిశుభ్రత తాండవిస్తున్నది. పొట్టేలు మాంసము కోళ్ల మాంసము ఆవుమాంసము అమ్ముకునే వ్యాపారస్తులు వాటి వ్యర్థాలను అక్కడే విసర్జిస్తున్నారు. కోళ్లను షాపుల్లో వద్దనే పెంచుతు చిన్నపాటి కొట్టల్లాగా ఏర్పాటు చేసి అందులో కోళ్ళను మేపుతున్నారు. అక్కడ ఏర్పడ్డ కోళ్ల కు సంబంధించిన వ్యర్థాలను చనిపోయిన కోళ్ళను అక్కడే వేస్తున్నారు. ఈ మండలంలో పరిశుభ్రతను పరీక్షించడానికి సంబంధిత అధికారులు కరువయ్యారు. బర్డ్ ఫ్లూ వంటి రోగాలు విజిరిస్తున్న ఈ క్రమంలో మండలంలో ఇటువంటి ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచడం ఎంతైనా అవసరమని మండల ప్రజలు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మండలంలో పర్యటించి అపరిశుభ్రతను కల్పించే కోళ్ల యజమానులను ఆవు మాంసం విక్రయదారులకు కౌన్సిలింగ్ ఇవ్వాల్సిందిగా తెలియజేస్తున్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25శాతం ఉచిత సీట్లు

విశాలాంధ్ర - తడ : విద్యాహక్కు చట్టం ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు కేటాయించిన 25 శాతం ఉచిత ప్రవేశాలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యాహక్కు చట్టం 2009లోని సెక్షన్ 12 (1) ప్రకారం అన్ ఎయిడెడ్(ప్రైవేట్) పాఠశాలల్లో 25% పరిసర ప్రాంతాలకు చెందిన బడుగు బలహీనవర్గాలు, అనాథలు ఎయిడ్స్ బాధిత వారికి ఐదు శాతం షెడ్యూల్ కులాలకు 10 శాతం షెడ్యూల్ తెగలవు నాలుగు శాతం బలహీన వర్గాలకు చెందిన బీసీ మైనారిటీలకు ఆరు శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం కల్పించి ఉన్నదని పార్టీ ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో రిజర్వేషన్లు కల్పించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి ఉన్నట్లు మండల విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు.

నగిరి నియోజకవర్గ వ్యాప్తంగా పలుచోట్ల వర్షం

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు, నారాయణ వనం నగరి వడమాల పేట మండల పరిసర ప్రాంతాలలో నిండ్ర విజయపురం మంగళవారం రోజు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతాల నుంచి పలుచోట్ల భారీ వర్షాలు కురిసింది మధ్యాహ్నం సమయంలో వరకు 38 డిగ్రీలతో ఎండ ఉండడం. వలన ప్రజలు ఉక్కపోత తో ఉక్కిరి బిక్కరయ్యారు.దీంతో సాయంత్రం మూడు గంటల నుంచి నల్లటి కారు మేఘాలు కమ్ముకోవడం భారీ ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది.. కొంతమేరకు ప్రజలకు ఉపశమనం కలిగింది. కొన్నిచోట్ల విద్యుత్ తీగలపై చెట్లు కొమ్మలు విరిగిపడడం వల్ల విద్యుత్కు అంతరాయం కలిగింది మరికొన్నిచోట్ల పెద్ద పెద్ద వృక్షాలు పడిపోయాయి అలాగే వరిపైరు నేల ఒరగడం, మామిడి పంట నేలరాలడం వంటివి జరగడంతో పంటలకు నష్టం వాటిల్లింది దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర వ్యాప్తంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సిబ్బంది న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి హెచ్ ఓ సిబ్బంది గత 9 రోజులుగా చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపడుతున్న ప్రభుత్వం సంబంధిత అధికారులు పట్టించుకో కపోవడం దారుణమని ఏఐటియుసి నేత నాగరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి హెచ్ ఓ సిబ్బందికి ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని మినహాయించాలని , 6 సంవత్సరాల సర్వీస్ పూర్తి అయిన సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని, క్లినిక్ లకు అద్దె లు చెల్లించాలని, 23 శాతం వేతన సవరణ జరగాలని, ఈపీఎఫ్ పునరుద్ధరించాలని, ఇంక్రిమెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, జాబ్ చార్ట్ ఇవ్వాలని తదితర న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం,సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని రాష్ట్ర సంఘ నాయకులను చర్చలకు ఆహ్వానించి సమస్యలను సామరస్య పూర్వకంగా చర్చించి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సిబ్బందికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తదుపరి చిత్తూర్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో , ఏ ఐ టి యు సి గౌరవ సలహాదారు కే. మణి, హెచ్ బాలాజీ రావు, బి. కుమారి, ఎం. సురేష్, దేవి పాల్గొన్నారు.

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో

వైభవంగా శ్రీ సీతా జయంతి

విశాలాంధ్ర-తిరుపతి: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మంగళవారం శ్రీ సీతా జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహించారు. అనంతరం మూలవర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చన చేశారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఆలయంలోని రంగ మండపంలో సర్వాంగ సుందరంగా అలంకరించిన ప్రత్యేక వేదికపై శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను వేంచేపు చేశారు. ప్రత్యేకంగా సీతమ్మవారికి "వాసంతిక పూజ" మల్లె పూలతో సహస్రనామ అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు శ్రీ నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన గంగ జాతర వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర చాటింపు సందర్భంగా మంగళవారం ఉదయం 7:00 గంటలకు సతీసమేతంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పనబాక లక్ష్మి, మబ్బు దేవ నారాయణ రెడ్డి, రాజా రెడ్డి, ఆర్ సి మునికృష్ణ, మహేష్ యాదవ్ లు ఆలయ పూజారులతో కలిసి గంగమ్మ తల్లి ఆలయం లోని విశ్వరూప స్థూపానికి పరిమళ పవిత్ర జలాలతో అభిషేకం చేసి, అమ్మవారికి వడిబాల కట్టి, అమ్మ వారికి అభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ గంగమ్మ తల్లి చల్లని దీవెనలు, ఆశీసులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, తిరుపతి జిల్లా ప్రజలందరూ కూడా వారి, వారి కుటుంబ సభ్యులతో వేషధారణలతో వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆ తల్లి దీవెనలు ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.. కూటమి నేతలు, స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తిరుపతి రూరల్‌లో గాలి, వాన బీభత్సం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలోని అవిలాల, సాయినగర్, లింగేశ్వరనగర్, మల్లంగుంట, రామానుజపల్లి, సి.గొల్లపల్లి, పైడిపల్లి, పేరూరు, తుమ్మలగుంట, చెర్లోపల్లి గ్రామాల్లో పెను గాలులు బీభత్సం సృష్టించాయి. భారీ వృక్షాలు నేలకూలాగా చాలా చోట్ల జాతర్లకు ఆహ్వానం పలుకుతూ ఏర్పాటు చేసుకున్న ప్లెక్సీలు చిరిగిపోయాయి. సి.గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ రవి కారుపై వేపచెట్టు విరిగి పడటంతో ధ్వంసమైంది. అదే గ్రామంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్వాగతం పలుకుతూ వైఎస్ఆర్‌సీపీ నాయకులు, గ్రామాల్లో కార్యకర్తలు ఏర్పాటు చేసిన ప్లెక్సీలు అన్నీ ధ్వంసమయ్యాయి. విద్యుత్తు తీగలపై చెట్టు కొమ్మలు పడి చాలా చోట్ల విద్యుత్తు అంతరాయం చోటు చేసుకుంది. జాతర సమయంలో పల్లెల్లో విద్యుత్తు సరఫరా లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు చీకట్లో పండుగ జరుపుకునే పరిస్థితి వచ్చింది. అయితే విద్యుత్తు శాఖ సిబ్బంది సకాలంలో మరమ్మతులు చేసి జాతర జరిగే ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను పునరుద్దరింప పనులు చేస్తున్నారు.

ఐసెట్ పరీక్షను అడ్డుకుంటాం

విశాలాంధ్ర- నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయుడుపేట బాగ్ కన్వీనర్ తడుకు చందు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020 సంవత్సరంలో తీసుకుని వచ్చిన జీవో నెంబర్ 77 ఏదైతే ఉందో ప్రైవేట్ కళాశాలలో పీజీ విద్యను అభ్యసించాలనుకున్న పేద విద్యార్థులకు శాపంగా మారిందని ఈ జీవో నెంబర్ 77 మీద ఏబీవీపీ గత నాలుగు సంవత్సరాల నుంచి అనేక ఉద్యమంలో చేస్తుంది. దీన్ని గుర్తించిన ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వం రాకముందు యువగళం పాదయాత్రలో ఈ జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వం వచ్చి 335 రోజులు పూర్తవుతున్న ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం చాలా సిగ్గుచేటు విషయం అని అన్నారు. అధికారంలోకి వచ్చిన గత సంవత్సరం కూడా జీవో నెంబర్ 77 రద్దు చేయకుండా ప్రైవేట్ కళాశాలలో పిజి అడ్మిషన్స్ చేయడం జరిగింది. కానీ ఈ సంవత్సరం జీవో నెంబర్ 77 రద్దు చేయకుండా మే 7 నుంచి జరిగే ఐసెట్ ప్రవేశ పరీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా అడ్డుకుంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ట్విట్టర్ మంత్రి నారా లోకేష్ గారు విద్యాశాఖ మంత్రిగా వ్యవహరించి జీవో నెంబర్ 77 రద్దు చేస్తున్నట్లు ప్రకటించి ప్రైవేట్ కళాశాలలో పీజీ విద్యను అభ్యసించాలను కున్నటువంటి విద్యార్థులకు న్యాయం చేస్తూ ఐసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహించాలని డిమాండ్ చేస్తుంది అని అన్నారు.

నేడు గ్రామాల్లో గంగమ్మలకు చెవిరెడ్డి సారె సమర్పణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పల్లెల్లో గంగమ్మ జాతర్లకు సారెను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. జాతర నిర్వహించే ప్రతి పల్లెకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబీకులు సారెను తీసుకువెళ్లి సమర్పిస్తారు. అందులో భాగంగా బుధ వారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు 12 గ్రామాల్లో చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారెను సమర్పిస్తారు. అనంతరం నడివీధి గంగమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించను న్నారు. అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఉదయం 7గంటల నంచి ఎనిమిది గ్రామాల్లో సారెను సమర్పించి గంగమ్మలను దర్శించనున్నారు. చెవిరెడ్డి ఇంటి నుంచి వస్తున్న సారెకు ఘన స్వాగతం పలికేందుకు ఆయా గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు తగు ఏర్పాట్లు చేసుకున్నారు.

సురేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన తపసి మురళి రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి తెలుగుదేశం సీనియర్ నాయకులు యువతకు ఆదర్శంగా నిలిచే సురేష్ రెడ్డి పుట్టినరోజు సంధర్భంగా మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకుడు చంద్రగిరి నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డి శు భాకాంక్షలు తెలియజేసారు. తొండవాడ తెలుగుదేశం యువ నాయకులు మహేష్ రెడ్డి తో కలిసి ఆయన సురేష్ రెడ్డి ని దుశ్శాలువా కప్పి ఘనంగా అభినందించారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. సురేష్ రెడ్డి ఆయురారోగ్యాలు కలిగి ఉండి పార్టీకి ఎనలేని సేవలు చేస్తూ మంచి ప్రజాదరణ పొందాలని ఆయన ఆకాంక్షించారు.

నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిద్దాం

-ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిద్దామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి వద్ద మంగళవారం ఎంఎస్ఎంఈ ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్ మెంట్ పాలసీ 4.0కి శంఖుస్థాపన చేశారు. ఏపీఐఐసీ అధికారులతో కలిసి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందు చూపుతో రాబోవు 20ఏళ్ల దృష్టిలో ఉంచుకుని యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఎంఎస్ఎంఈ ఎంటర్ ప్రెన్యూర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమం శ్రీకాళహస్తిలో శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామివేత్తను తయారు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. యువత ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులకు అనూహ్యస్పందన

విశాలాంధ్ర-గంగవరం : తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో ఈనెల 1వ తేదీ నుంచి జరుగుతున్న ఉచిత వేసవి శిక్షణ తరగతులకు అనూహ్య స్పందన లభిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు పుష్ప తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 11:30 గంటల వరకు పద్యం, కథ,ఆట, మాట, రాత ద్వారా తెలుగు భాషను, నైతిక విలువలను నేర్పిస్తున్నట్లు తెలిపారు.40 నుంచి 50 మంది వరకు పిల్లలు హాజరవుతున్నారన్నారు. పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించి, తెలుగు భాష పట్ల అభిరుచినే కలిగించే దిశగా ఈ తరగతులను గత పుష్కర కాలంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.షైనేని బేరివాణి నేను రోజూ ఒక పద్యం నేర్చుకుంటున్నాను. కథలను వినడం ద్వారా మంచి విషయాలు తెలుసుకుంటున్నాను. నాకు ఈ తరగతులకు రావడం ఆనందంగా ఉంది .మోక్ష నేను గత రెండు సంవత్సరాలుగా వేసవి తరగతులకు హాజరవుతున్నాను. చాలా కథలు తెలుసుకున్నాను. చాలా పద్యాలు నేర్చుకొని బహుమతులు కూడా తెచ్చుకున్నాను.దివ్య నాకు మామూలు బడి కన్నా ఈ తరగతులకు రావడం చాలా ఇష్టంగా ఉంది. నేను ఆడుతూ పాడుతూ నేర్చుకుంటున్నాను. మా స్నేహితులను కూడా తీసుకువస్తాను. తేజస్విన్ ఇక్కడ చెప్పే కథలు, పద్యాలు నాకు తరగతిలో బాగా ఉపయోగపడుతున్నాయి. నేను గత రెండు సంవత్సరాలుగా ఒక్క రోజు కూడా నిలవకుండా ఈ తరగతులకు వచ్చి చాలా విషయాలు తెలుసుకుంటున్నాను. ముఖ్యంగా క్రమశిక్షణతో కూడిన విలువలను నేర్చుకుంటున్నాను.

హంస వాహనంపై స్వామివారు ఊరేగింపు

విశాలాంధ్ర- గంగవరం: మండలం కీలపట్ల గ్రామంలో వెలసిన కోనేటిరాయ స్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం ఉదయం చిన్న శేష వాహనంపై శ్రీకృష్ణుడుగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం సాయంత్రం హంసవహణం పై స్వామి వారు కీలపట్ల గ్రామంలో పురవీధులు గుండా విహరించారు స్వామికి అడుగడుగున కర్పూర హారతులతో దర్శించుకున్నారు.

పాఠశాలలకు విద్యా పుస్తకాలు

విశాలాంధ్ర-తడ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు అవసరమైన పాఠ్య పుస్తకాలు తడ మండలం లోని పాఠసాలలకు చేరుకుంటున్నాయని తడ మండల విద్యాశాధికారి మల్లికార్జున రావు పేర్కొన్నారు.రాబోయే 2025 26 సంవత్సరానికి సంబంధించి మండలంలోని అన్ని పాఠశాలలకు విద్యార్థులకు అందించే పుస్తకాలు బుధవారం తడ మండలానికి చేరుకోగా చాలావరకు పాఠ్యపుస్తకాలు చేరాయని కొంతమేర పుస్తకాలు రావాల్సి ఉన్నాయని అవి కూడా త్వరలోనే రానున్నాయని జిల్లా అధికారులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. పాఠశాల ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను చేరుస్తామని తెలిపారు. జూన్ 12 వ తేదీ నాటికి విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందజేస్తామని తెలిపారు.

గంగమ్మ జాతరకు ముస్తాబైన గ్రామాలు

నడి వీధి గంగమ్మలకు ప్రత్యేక పూజలు

అర్ధరాత్రికి కొలువు దీరిన గంగమ్మ ప్రతిమలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలోని గ్రామాలు గంగమ్మ జాతరలకు ముస్తాబు అయ్యాయి. నడివీధి గంగమ్మలకు ఆయా గ్రామాల్లోని మహిళలు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానంగా అవిలాల, సాయినగర్, లింగేశ్వర నగర్, మల్లంగుంట, సి.గొల్లపల్లి, పైడిపల్లి, రామానుజపల్లి గ్రామాల్లో ప్రత్యేకంగా అంబళ్లు పోసి పూజలు చేశారు. సి.గొల్లపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ మాదవరెడ్డి, సర్పంచ్ రవి రెడ్డిలు దగ్గరుండి గంగమ్మ ఆలయం వద్ద ఏర్పాట్లు చేశారు. మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి పొంగళ్లు పెట్టుకుని నైవేద్యం సమర్పించారు.బుధవారం అన్ని గ్రామాల్లో గంగమ్మ జాతర లను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.

పురుగులతో పోరాటం

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లె మండల కేంద్రంలో పురుగులు విజృంభిస్తున్నాయి. మండలంలో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడడం వలన కంటికి కనిపించనటువంటి పురుగులు గాలిలో తేలియాడుతూ విద్యుత్ లైట్ల వెలుతురులో విజయం ఇస్తున్నాయి. ద్విచక్ర వాహనాల్లో వెళ్లే వాళ్లకు కళ్ళకు అడ్డంగా తగులుతున్నాయి. ఈ పురుగుల వలన రాత్రివేళల్లో వ్యాపారాలు చేయడం కష్టమని వ్యాపారస్తులు తెలియజేస్తున్నారు. దోమలు ఈగలతో సమానంగా ఈ పురుగులు కూడా విజృంభించడంతో మండల ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు ఈ మండలంలో హెల్త్ కు సంబంధించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, అపరిశుభ్ర వాతావరణంలో ఉన్నటువంటి పరిసరాలను శుభ్రపరచాలని మండల ప్రజలు తెలియజేస్తున్నారు.

శ్రీ బోయకొండ గంగమ్మ సేవలో మిద్దింటి కిషోర్

విశాలాంధ్ర–చౌడేపల్లి : పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ సేవలో రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి కిషోర్ మంగళవారం శ్రీ బోయకొండ గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి శ్రీ బోయకొండ గంగమ్మను దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాద్ అందజేసిరు ఈ కార్యక్రమంలో అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్ మృతి: ఎస్పీ సాయం

విశాలాంధ్ర – చౌడేపల్లి : పుంగనూరు నియోజకవర్గ చౌడేపల్లి మండలంలో గోసలకుర పలికి చెందిన లక్ష్మీ (33).కుప్పం నియోజకవర్గం గుడిపల్లిలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తోంది. ఇటీవల అనారోగ్యంతో మహిళా కానిస్టేబుల్ లక్ష్మీ మృతి చెందారు. ఆమె భర్త హరీష్ బాబుకు ఎస్పీ మణికంఠ చెదోలు ఐడిఆర్ఎఫ్ ఫండు నుంచి లక్ష రూపాయలు చెక్కును సోమవారం అందజేశారు. పోలీస్ శాఖ తరపున బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు..

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన

విశాలాంధ్ర – వి. కోట: మండలంలోని కృష్ణాపురం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బైరెడ్డిపల్లి ప్రాజెక్టు సిడిపిఓ అరుణ శ్రీ పాల్గొని అంగన్వాడీ పరిధిలో ని 11 నుండి 18 సంవత్సరాల వయసున్న కిషోర్ బాలికలు ముఖ్యంగా రుతుక్రమం సమయంలో పాటించవలసిన అంశాలతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరణాత్మకంగా సూచించారు. అలాగే బాల్య వివాహాలు చేయడం నేరమని పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రాధమ్మ, సిబ్బంది కె. ఉమాదేవి, కే.పి.శ్యామల, సరళ, ఉష, రత్నమ్మ, సుశీల అంగన్వాడీ కార్యకర్తలు మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సిడిపిఓ ఆధ్వర్యంలో కిషోరీ వికాసం వికాసం

విశాలాంధ్ర –బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండల కైగల్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం నందు సిడిపిఓ అరుణశ్రీ ఆధ్వర్యంలో కిషోరీ వికాసం కార్యక్రమం జరుపబడినది. ఈ కార్యక్రమంలో బాల్యవివాహల వల్ల నష్టాలు , విద్య యొక్క ప్రాముఖ్యత,ఫోక్స్ చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగినది. హెల్త్ ఎడ్యుకేటర్ కాంతమ్మ మాట్లాడుతూ బాలికలకు యుక్త వయసులో తీసుకోవలసిన ఆరోగ్యపరమైన జాగ్రత్తల గురించి వ్యక్తిగత శుభ్రత, వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జి ఎం ఎస్ కే శిరీష, ఆశ,సుకన్య,ద్రాక్షాయిని,మాధవి,లక్ష్మీ, మంజుల పాల్గొన్నారు.

డిజిటల్ పేమెంట్‌లపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర – చౌడేపల్లి : చౌడేపల్లి మండలంలోని కాగతి సచివాలయంలో ఆర్ ఎస్ కే నందు 30 మంది రైతులకు స్మార్ట్ఫోన్లో వినియోగాలు డిజిటల్ పేమెంట్లు ఫోన్పే ద్వారా లావాదేవీలు ఎలా చేయాలో రైతులకు తెలియజేయడం జరిగింది అలాగే యూట్యూబ్ నందు రైతులు పనికి వచ్చేటువంటి యూట్యూబ్ ఛానల్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తరపున ఉన్నటువంటి పాడిపంటలు ఛానల్ రైతు నేస్తం రైతుబడి తదితర యూట్యూబ్ ఛానల్ నందు రైతులు తాము వేయవలసిన పంటలు రకాలు వంగడాలు ఏ కాలంలో వేయాలి ఎటువంటి యాజమాన్య పద్ధతులు పాటించాలి తద్వారా దానికి సంబంధించిన మార్కెటింగ్ వంటి వివరాలు యూట్యూబ్ ఛానల్ వీడియోల ద్వారా తెలుసుకోవచ్చు అలాగే రైతన్నలు స్మార్ట్ఫోన్లో ఉండు గూగుల్ క్రోమ్ నందు సెర్చ్ ద్వారా వాతావరణ విషయాలు లేదా సైట్ ద్వారా పలకడం ద్వారా రానున్న పది రోజుల్లో ఎటువంటి వాతావరణ పరిస్థితిలో ఉంటాయి వర్షపాతం సూచనలు ఉంటాయి అని తెలుసుకోవడం తెలుసుకొని తద్వారా వాళ్ళ పంటలు విత్తుకోవడం లేదా కోతల కోసుకోవడం లాంటి పనులు కాకుండా చేసుకోవచ్చు మరియు ప్లే స్టోర్లో వ్యవసాయ ఆప్స్ అయినటువంటి అడ్రస్ సెంటర్ల యాప్ ప్లాంటిక్స్ యాప్ వ్యవసాయం అమ్మాయి వ్యవసాయానికి సంబంధించిన యాప్ల ద్వారా రైతులు ఎటువంటి పంటలు వేసుకోవాలి. ఆ పంటలు సంబంధించిన ఏ టైంలో ఏ ఏ రోలు పురుగు మందులు వాడాలి ఎటువంటి వంగడాలు కొత్త రకాలు నూతన యాజమాన్య పద్ధతులు కూడా తెలుసుకోవచ్చు అలాగే మార్కెట్ ధరలు కూడా లొకేషన్లో స్మార్ట్ ఫోన్ చేసుకొని తెలుసుకోవచ్చు ఏ పంట యొక్క ధరలో ఏ మార్కెట్లో ఎంత ఉన్నాయో కూడా రైల్వే సెట్ చేసి ఆప్షన్ ద్వారా తెలుసుకోవచ్చు లావాదేవీలు విషయాల గురించి పక్క రైతులకు కూడా శిక్షణ ఇవ్వాల్సిందిగా తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఫయాజ్ మరియు విహెచ్ఎ ఈశ్వర్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే

విశాలాంధ్ర–చౌడేపల్లి: చౌడేపల్లిలో వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ సిబ్బంది అందరితో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు.ప్రతి నెలా మొదటి మంగళవారం రోజు ఆశా డే కార్యక్రమం జరుగుతున్నదని వైద్య సిబ్బంది అందరూ తప్పక రికార్డులు రిజిస్టర్ లతో హాజరు కావాలని తెలిపారు. ఆశాలు థీమ్ సాంగ్స్ పాడారు.ఈ ఆశా ఆప్ లో 5 ఇండికేటర్ లు ప్రతి రోజు చేయాలని చెప్పారు. ప్రతి గర్భిణీ స్త్రీ కు కనీసం నాలుగు చెక్ అప్ లు చేయించాలని తెలిపారు. ప్రతి బిడ్డకు 5 సంవత్సరాల వరకు ఉచిత టీకాలు వేయించాలని తెలిపారు. బయట నుండి తల్లి ఇంటికి వచ్చిన గర్భవతులకు, చంటి బిడ్డలకు కూడా ఆరోగ్య సేవలందించాలని అన్నారు. షుగర్ మరియు బి పి చెక్ అప్ కు విలేజ్ హెల్త్ క్లినిక్ లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయాలని తెలిపారు. ఆశాలకు యూనిఫామ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు జి పవన్ కుమార్ పార్వతమ్మ, ఎంపిహెచ్ఈఓ హరినాథ్ సూపర్ వైసర్లు బహవుద్దీన్, రెడ్డెమ్మ, జమున మరియు ఆశాలు ఉన్నారు.

బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సేవలు చిరస్మరణీయమని పలువురు టీడీపీ నేతలు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మూడవ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరుకున్నారు. మూడు దశాబ్దాల పాటు శ్రీకాళహస్తి ప్రజలకు ఆయన సేవలను టీడీపీ నేతలు స్మరించుకున్నారు. నీతి నిజాయితీకి ఆయన మారుపేరని కొనియాడారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని వారు ప్రతిన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు విజయకుమార్, కంఠా రమేష్, షాకీరాలీ, రామకృష్ణ, గోపినాథ్, వెంకటేశ్వరచౌదరి, గుత్తా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికుల రక్ష ఈ - శ్రామ్ కార్డులు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: పట్టణంలోని రామసేతు వంతెన వద్ద మంగళవారం న్యాయవారోత్సవాలు, అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా జడ్జ్ ఆదేశాల మేరకు ఈరోజు శ్రీకాళహస్తి పట్టణంలోని రామసేతు వంతెన వద్ద కార్మికులకు ఉచిత ఈ – శ్రామ్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లేబర్ అధికారి రంగనాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ పథకం ప్రతి అసంఘటిత కార్మికులకు రక్షణగా నిలుస్తుందని తెలిపారు. వలస కార్మికులకు, గృహా కార్మికులతో సహా అసంఘటిత రంగంలోని కార్మికులందరికీ ప్రయోజనం చేకూర్చే ఈ ఈ – శ్రామ్ కార్డు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే దీనివల్ల ఉపయోగాలు ఏమంటే అసంఘటిత రంగాల కార్మికులకు 60 ఏళ్ల తర్వాత పెన్షన్ , అలాగే ఆక్సిడెంట్ బీమా, వైకల్యం ఉంటే ఆర్థిక సహాయం వంటి ప్రయోజనాలు పొందవచ్చు అని తెలిపారు. కావున ప్రతి ఒక్క కార్మికుడు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజేశ్వరరావు, అరుణ్, శ్రీరామ్ మరియు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

గంగమ్మకు అంబళ్లు

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం బీపీ అగ్రహారంలో వెలసిన గంగమ్మకు మంగళవారం అంబళ్లు సమర్పించారు. గంగ జాతర చాటింపు పురస్కరించుకుని అమ్మవారి మూల విరాట్ కు విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుడు సుబ్రహ్మణ్యంరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13, 14వ తేదీల్లో గంగజాతర జరుగుతుందన్నారు. 13న పొన్నాలమ్మ అమ్మవారికి పొంగళ్ల రాత్రి అమ్మవారి కొలువు, 14న గంగమ్మ ఆలయం వద్ద అమ్మవారిని నిలుపు, రాత్రి నిమజ్జనం ఉంటుందన్నారు. గంగ జాతర సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతుల మీదుగా అమ్మవారికి సారె అందజేస్తారన్నారు. గంగ జాతర విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, కందపుశెట్టి, వెంకటమునిరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కూలుస్తారా.? కూల్చమంటారా..??

విశాలాంధ్ర-పుత్తూరు : పుత్తూరు: పట్టణంలోని సుందరయ్యనగర్ లో ఓ టీడీపీ నాయకుడి అక్రమ ఇంటి నిర్మాణం వద్ద మహిళలు మంగళవారం ధర్నా నిర్వహించారు. బుధవారం లోపు రెవెన్యూ అధికారులే అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని లేని పక్షంలో గురువారం తామే కూల్చివేస్తామంటూ రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. ఈ అక్రమ నిర్మాణం వివరాలు ఇలా ఉన్నాయి. 2009లో అప్పటి సీపీఎం నాయకులు కె.మురగారెడ్డి నేతృత్వంలో చేపట్టిన నిరాహార దీక్ష ఉద్యమం ఫలితంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నేసనూరు రెవెన్యూ లెక్కదాఖలా 186/8,9 లోని 2.65 ఎకరాల విస్తీర్ణంలో 172 మంది నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణి చేసింది. పట్టాలు పొందిన లబ్దిదారుల్లో 70 మంది పునాదులు తీసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన ప్రముఖ సినీ దర్శకులు మాదాలరంగారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి కె. కుమార్ రెడ్డి చేతుల మీదుగా సదరు స్థలానికి సుందరయ్యనగర్ గా నామకరణం చేశారు. పనులు ప్రారంభించిన లబ్దిదారులు ఆర్థిక ఇబ్బందులతో ఇళ్ల నిర్మాణాలను పునాదులతో ఆపేశారు. ప్రభుత్వమే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తుందని వేసిచూస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో 2017లో సుందరయ్యనగర్లోనే టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అప్పటి ఎమ్మెల్యే గాలి ముద్దుకృష్ణమనాయుడు రెవెన్యూ అధికారులతో సర్వే చేయించారు. దీంతో అప్పటికే.. ఇంటి పట్టాలు పొందిన లబ్దిదారులు కోర్టును ఆశ్రయించి స్టేటస్కోను తీసుకొచ్చారు. అప్పటి నుంచి నేటి వరకు స్టేటస్కో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గత నెల 20 తేదీన టీడీపీకి చెందిన ఓ చోటా నాయకుడు అక్రమంగా ప్రవేశించి ఇంటి నిర్మాణం చేపట్టారు. దీంతో లబ్దిదారులు అక్రమ నిర్మాణాన్ని తొలగించాలంటూ రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అయినా వారు పట్టించుకోకపోవడంతో మంగళవారం దర్నా నిర్వహించి. పైవిధంగా హెచ్చరించారు కార్యక్రమంలో లబ్దిదారులు హేమలత, జ్యోతి, ప్రవల్లిక జయమ్మ అరుణ తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ మునిరత్నం వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

రాస్ ఆధ్వర్యంలో 500 మందికి కంటి పరీక్షలు
మహిళలకు కుట్టు మిషన్లు, వృద్ధులకు సాయం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ఆధ్వర్యంలో పద్మశ్రీ డా. గుత్తా మునిరత్నం 4వ వర్ధంతిని పురస్కరించుకొని, శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి సహకారంతో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో 500 మందికి కంటి పరీక్షలు జరగగా, 70 మందికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. కెనరా బ్యాంక్ తో కలిసి, 30 మంది మహిళలకు కుట్టు మిషన్లు, అలాగే వృద్ధులకు ట్రై సైకిళ్లు, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు అందించారు. తిరుపతి నగరంలోని నిరుపేదలకు 400మందికి ఆహారం, మంచినీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాస్ ప్రధాన కార్యదర్శి డా. శ్రీ వెంకటరత్నం, ఇతర నేతలు పాల్గొని మునిరత్నం సేవల్ని స్మరించుకున్నారు. "ఆయన ఆశయాలే మాకు మార్గదర్శకం," అని వారు అన్నారు.

క్యాన్సర్ నివారణ దిశగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి - ఎం.టి. కృష్ణబాబు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : క్యాన్సర్ నివారణలో అవగాహనే ప్రధాన ఆయుధమని, ప్రతి ఒక్కరికి ఆరోగ్యంపై స్పష్టత కలిగేలా ఎన్‌సీడి సర్వే నిర్వహణ కీలకం అని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇన్‌చార్జి అధికారి ఎం.టి. కృష్ణబాబు అన్నారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలం తనపల్లెలోని స్వయం సహాయక సంఘాల భవనం, సచివాలయాన్ని సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. అవగాహనతోనే క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తించి నివారించవచ్చని, గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలు, మహిళలు, వృద్ధులకు అందే ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి అవసరమని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, రక్తహీనత నివారణ కోసం ఐరన్ మాత్రలు, పోషకాహారం వినియోగంపై ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు ప్రజలకు స్పష్టత కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ, "ఎన్‌సీడి సర్వేలో బీపీ, షుగర్, థైరాయిడ్ లాంటి రోగాలపై సమాచారం సేకరించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెరుగుతోందని" చెప్పారు. "జిల్లాలో ఇప్పటికే అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాం. ఇంకా విస్తృతంగా చేస్తాము," అని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సచివాలయ సేవల తనిఖీ చేపట్టిన ఎం.టి. కృష్ణబాబు, ప్రజల నుండి వచ్చిన అర్జీలపై ప్రాముఖ్యతతో స్పందించాలని సిబ్బందిని ఆదేశించారు. రీసర్వే, పెన్షన్లు, హౌసింగ్ వంటి పథకాలపై కూడా సమగ్ర సమీక్ష జరిపారు.

అకాల వర్షానికి టమోటా, మామిడి పంటలు ధ్వంసం

పంటలను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారిణి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో ఏనుగుల దాడిలో నష్టపోయిన టమోటా, అకాల వర్షానికి నష్టపోయిన మామిడి పంటలను ఉద్యానవన శాఖ అధికారిని శైలజ మంగళవారం పరిశీలించారు. పదిపుట్లబైలు పంచాయతీలోని గుండ్ల గుట్టపల్లి గ్రామంలో ఏనుగులు పంటలపై దాడి చేసి రైతులు సాగుచేసిన 1.5 ఎకరా టమాటో పంటను తొక్కి తీవ్రంగా నష్టపరిచాయి . పదిపుట్ల బైలు మరియు దామల చెరువులో అకాల వర్షం తో పాటు విపరీతమైన గాలి వీచడం వలన మామిడి కాయలు నేలరాలాయి. సమాచారం తెలుసుకున్న ఉద్యానవన శాఖ అధికారిణి శైలజా కుమారి మంగళవారం క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి పంట నష్టం వివరాలను ఉన్న తాధికారులకు తెలియజేశారు. అలాగే మామిడి రైతులకు కొన్ని సూచనలు చేశారు. రైతులు కాయ కోతకు వచ్చే 10 రోజుల ముందుగా నీటి తడులు ఇవ్వడం ఆపివేయాలని, లేని ఎడల కాయ నాణ్యత దెబ్బతిని, అంత్రక్నోస్ తెగులు ఎక్కువ కావడంతో పాటు పండు ఈగ ఉధృతి పెరగడం జరుగుతుందని తెలిపారు. కాయ పక్వ దశకు వచ్చే దశలో ఎకరాకు 6 నుండి 8 పండు ఈగ బుట్టలను ఐదు అడుగుల ఎత్తులో కట్టుకోవడం వలన ఈగ ఉదృతిని అరికట్టవచ్చని సూచించారు. పండు ఈగ బుట్టలు మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయని, వివరాలకు గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు వనజ, రైతులు పాల్గొన్నారు.

డాక్టర్ పద్మశ్రీ గ్రహీత గుత్తా మునిరత్నంకు ఘనంగా నివాళి

విశాలాంధ్ర -కార్వేటి నగరం:కార్వేటి నగరం పద్మశ్రీ గ్రహీత గుత్తా మునిరత్నం నాలుగవ వర్ధంతి సందర్భంగా మంగళవారం వృద్ధాశ్రమంలో మునిరత్నం చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం అనంతరం కేక ని కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను రాస్ పర్యవేక్షకులు ప్రకాష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు

విశాలాంధ్ర-కార్వేటినగరం : కార్వేటినగరం గ్రామ దేవత అయిన శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. కొందరు భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ యాప్ చిత్తూరు డిజిటల్ ట్రైనింగ్‌లో వ్యవసాయంపై రైతులకు అవగాహన

రైతుల కోసం డిజిటల్ శిక్షణ – ఆధునిక వ్యవసాయాన్ని అందించడానికి కీలక అడుగు
ఆధునిక నైపుణ్యాలతో రైతులకు సాధికారత – డిజిటల్ ఇండియాకి బలమైన మద్దతు!

విశాలాంధ్ర - గుడిపాల : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, చిత్తూరు జిల్లాలోని రైతుసేవ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ ద్వారా స్కిల్ యాప్ చిత్తూరు – డిజిటల్ ట్రైనింగ్ ప్రారంభించబడింది, గుడిపాల మండలం లోని మరకాలకుప్పం రైతుసేవా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఈ శిక్షణలో 30 మంది రైతులకు స్మార్ట్‌ఫోన్‌లు అందజేసి, క్రింది అంశాలపై డిజిటల్ శిక్షణ ఇవ్వబడింది: సాంకేతిక వ్యవసాయ పరిజ్ఞానం వ్యవసాయ యాప్స్ వినియోగం డిజిటల్ పేమెంట్స్ యూ ట్యూబ్ ఛానల్స్ నిర్వహణ వాతావరణ సమాచారం, మార్కెట్ ధరలు.వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రతి రైతు మరో పది మంది రైతులకు ఈ అవగాహన వ్యాప్తి చేయబడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీమతి వి. మాధవి, మండల ట్రైనర్లు, గ్రామ రైతన్నలు పాల్గొన్నారు.

నేడు సత్యవేడుకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రాక

టిడిపి నాయకులు,కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర-సత్యవేడు: రాష్ట్ర ఉన్నత విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మే 7వ తేదీన బుధవారం నియోజవర్గ కేంద్రమైన సత్యవేడుకు రానున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు వారపు సంత స్థలంలో దాదాపుగా పూర్తయ్యాయి. షాప్ చైర్మన్ రవి నాయుడు, నియోజవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, సమన్వయకర్త డాక్టర్ శ్రీపతిబాబు బృందం స్థానిక నేతలతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మరోపక్క స్థానిక సీఐ మురళి నాయుడు,ఎస్ఐ రామస్వామి కూడా పనులను దగ్గరుండి పర్యవేషించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ బూత్ ఇన్చార్జీలు,క్లస్టర్, ఉత్తమ కార్యకర్తలతో సమావేశం నిర్వహించడానికి అన్ని అంగులతో కూడిన ప్రత్యేక షెడ్ ఏర్పాటు చేశారు. ఈక్రమంలో సమావేశం అనంతరం వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతులు కూడా స్వీకరిస్తారని సమాచారం. దీంతోపాటు జిల్లా నుంచి రానున్న ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించడానికి మరొక షెడ్డు ఏర్పాటు చేయడం జరిగింది. ఇదే గాక అతి ముఖ్యులతో సమావేశం నిర్వహించడానికి ప్రత్యేకంగా గ్రీన్ హౌస్ ఏర్పాటు చేశారు. కాగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సత్యవేడు పర్యటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మే 7వ తేదీన బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం రోడ్డు మార్గాన సాయంత్రం ఐదు గంటలకు సమావేశపు మందిరానికి చేరుకుంటారు. ఐదున్నరకు ఉత్తమ కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు. ఆరున్నర గంటలకు నియోజవర్గం కార్యకర్తల సమావేశం జరుపుతారు. ఇందుకు సంబంధించి నియోజకవర్గం నుంచి కదిలి వస్తున్న కార్యకర్తలకు,నాయకులకు భోజన వసతి కల్పించడం జరిగింది. స్థానిక విఎంకే కళ్యాణమండపంలో భోజన వసతి ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొన్నారు. ట్రాఫిక్కుకు ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీసు అధికారులు మూడు చోట్ల పార్కింగ్ ఏర్పాటు చేశారు. విఎంకే కళ్యాణమండపం పక్కనే వీఐపీల కోసం పార్కింగ్ ఏర్పాటు చేయగా,సాధారణ కార్యకర్తలకు శ్రీవిద్య స్కూల్ కు ఎదురుగా,ఆత్మ భవనానికి పక్కనే మరో పార్కింగ్ ఏర్పాటు చేశారు. ప్రధానంగా నియోజకవర్గంలో తాండవిస్తున్న వివిధ సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి నాయకులు తీసుకెళ్లే అవకాశం ఉంది. బుధవారం రాత్రి మంత్రి నారా లోకేష్ ఇక్కడే బస చేయనున్నారు. నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పుత్తూరు డిఎస్పి రవికుమార్ ఆధ్వర్యంలో సిఐ మురళి నాయుడు,ఎస్సై రామస్వామి బృందం పర్యవేక్షణలో సీఐలో నలుగురు, ఎస్ఐలు పదిమంది,ప్రత్యేక పోలీసు బలగాలు , కానిస్టేబుల్స్తో కలిపి 120 మంది సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నారు. తదనంతరం మే 8వ తేదీన ఉదయం 11 గంటలకు శ్రీసిటీకి చేరుకొని ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి భూమి పూజ చేయనున్నారు.

ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లుగా అయూబ్ ఖాన్, గురవయ్య

విశాలాంధ్ర -తిరుపతి : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీ ఎస్పీడీసీఎల్) డైరెక్టర్లుగా పి. అయూబ్ ఖాన్, కె. గురవయ్యలను నియమిస్తూ రాష్ట్ర ఇంధన శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఎస్పీడీసీఎల్ లో చీఫ్ జనరల్ మేనేజర్ హోదాలో ఈ ఏడాది ఏప్రిల్ 30న పదవీ విరమణ పొందిన పి. అయూబ్ ఖాన్ ను డైరెక్టర్/(ప్రాజెక్ట్స్) గా నియమించింది. అదే విధంగా ఏపీ ఎస్పీడీసీఎల్ లో చీఫ్ జనరల్ మేనేజర్ హోదాలో గత ఏడాది మే 31న పదవీ విరమణ పొందిన కే. గురవయ్యను డైరెక్టర్/టెక్నికల్గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వంఉత్తర్వులుజారీ చేసింది. ఈ మేరకు వారు బాధ్యతలను స్వీకరించనున్నారు.

పిల్లలు తెలుగు రాయడం సామర్థ్యం తెలుసుకోవాలి

విశాలాంధ్ర -తిరుపతి : 2వ తరగతి నుండి 10వ తరగతి పిల్లలకు (తెలుడు రైటింగ్ స్కోరు లెవెల్) పరీక్షను నిర్వహించి, వారు పొందిన గ్రేడును తెలియజేయడం జరుగుతుందని అంతేకాక పరీక్షలో తక్కువ మార్కులు పొందిన పిల్లలకు ఏ విధంగా తెలుగు నేర్చుకోవాలో సూచనలు సలహాలు మార్కెట్లో దొరికే పుస్తకాలను సూచించడం జరుగుతుందని ఈ పరీక్షలను 07నుంచి 31వ తేదీ వరకు ప్రతిరోజు 8:00 నుంచి 11:00 వరకు జరుగుతాయని పరీక్ష రాసే సమయం 30 నిమిషాలు ఉంటుందని లోకేష్ స్మార్ట్ అకాడమీ డైరెక్టర్ దివ్యశ్రీ తెలియజేశారు ఈ పరీక్షను విశ్వం టాలెంట్ స్కూల్ వరదరాజనగర్ నందు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. విశ్వం విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి వేసవి సెలవుల్లో వారి పిల్లల ప్రతిభ తెలుసుకోవడానికి తల్లిదండ్రులకు మంచి అవకాశం అని తెలియజేశారు.మరిన్ని వివరాలకై 95 35015125 నందు సంప్రదించాలన్నారు.

సత్యవేడులో బి.ఎన్.కండ్రిగ నాయకులు

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : నేడు రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ సత్యవేడు నియోజకవర్గానికి విచ్చేయనున్న సందర్భంలో బుచ్చినాయుడు కండ్రిగ మండల తెలుగుదేశం యువ నాయకులు మంగళవారం సభా ప్రాంగణం ఏర్పాటు చేయుటకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామిక వేత్త గంగా ప్రసాద్ పిలుపుమేరకు సత్యవేడు నియోజకవర్గం ఇన్ చార్జి చంద్రశేఖర్ నాయుడు, శ్రీపతి బాబు ఆధ్వర్యంలో సభా ప్రాంగణం ఏర్పాట్లు చేయుటకు సన్నాహాలు చేపడుతున్నామన్నారు. మండల తెలుగుదేశం నాయకులు భాగస్వామ్యం అయ్యారు. ఈ సమావేశంలో గ్రామ స్థాయి కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం ద్వారా సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మండల నాయకులు కన్నయ్య నాయుడు, భాస్కర్ యాదవ్, సత్యవేడు నియోజకవర్గం నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు ఏడాం వెంకటాచలం, తదితరులు తరలి వెళ్లారు.

గోపాలక్రిష్ణాపురం మరియు నేసనూరులలో

టీడీపీ గ్రామ కమిటీల ఏకగ్రీవం

విశాలాంధ్ర – పుత్తూరు : నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు పుత్తూరు రూరల్ మండలం నేసనూరు పంచాయతీ నందు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశం.పాల్గొన్న పంచాయతీ నాయకులు, పుత్తూరు రూరల్ మండల ఎన్నికల పరిశీలకులు డి. రవినాయుడు. గోపాలకృష్ణాపురం అధ్యక్షులు ఎం. గంగాకుమార్ ను, ప్రధానకార్యదర్శిగా సి.తేజ లను,నేసనూరు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పి రమేష్ ను, ప్రధాన కార్యదర్శిగా డి మోహన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు.రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ గంజి మాధవయ్య తెలియజేశారు.ఈ సమావేశాలలో పుత్తూరు రూరల్ ప్రధాన కార్యదర్శి అరవ బాలాజీ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు కరుణ, ఆయా గ్రామాల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

విశాలాంధ్ర– పుత్తూరు: ఆంధ్రప్రదేశ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం జిల్లా సమితి పిలుపులో భాగంగా పాలసముద్రం వైద్యాధికారులకు పాలసముద్రం పిహెచ్చి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు అమ్ములు జ్యోతి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం .ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ రాజ్యసభలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ ఆశాలకు వేతనాలు పెంచి ఉద్యోగ గుర్తింపు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది . మన రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దలు చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు గ్రాజువిటీ కింద లక్ష ,50,000, 60 సంవత్సరాలు నుండి 62 సంవత్సరాల వయోపరిమించిన పెంచుతూ మేటర్నిటీ లీవుల కింద 180 రోజులు ఇస్తామని ప్రకటించడం జరిగింది ప్రకటనకు పరిమితం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన విధంగా జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ఆశాలకు వేతనాలు పెంచాలని ఉద్యోగానికి భద్రత కల్పించాలని ఆశాల సమస్యలన్నింటినీ పరీక్ష పరిష్కరించాలని కోరారు. మేము గత 18 సంవత్సరాలుగా గర్భవతులకు, బాలింతలకు, నవజాత శిశువులకు సేవలు అందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను, ఆరోగ్య సూత్రాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి సర్వేల రూపంలో తీసుకెళ్లి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక భూమిక పోషిస్తున్న ఆశా కార్యకర్తల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు 26 వేల కు పెంచాలని, అధికారులు ఆశాలకు కేటాయించిన పనులనే చేపించాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇచ్చి ప్రతి నెల పెన్షన్ 10 వేలు రూపాయలు ఇవ్వాలని 10 లక్షల ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, సాధారణ సెలవులు ,వేతనముతో కూడిన మేటర్నిటీ సెలవులు ఇవ్వాలని, రికార్డులను ప్రభుత్వం సరఫరా చేయాలని, ఆశాలకు సంబంధం లేని రక్త పరీక్ష ,గల్ల పరీక్ష ,గల్ల సేకరణ పనులు చేయించరాదని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఆశాల సమస్యల పైన రాష్ట్రవ్యాప్తంగా మరోమారు ఉదృతమైన ఉద్యమాన్ని చేపట్టాల్సింది వస్తుందని తెలిపారు. . ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామైరె ఉపాధ్యక్షులు హంస మరియు పాలసముద్రం పిహెచ్చి నాయకులు అమ్ములు జ్యోతి లక్ష్మి మరియు తదితరులు ఆశలు పాల్గొన్నారు.

గురుజాలను కలిసిన పల్లినేని

విశాలాంధ్ర – చంద్రగిరి: చిత్తూరు ఉమ్మడి జిల్లాల డి సి ఎం ఎస్ చైర్మన్ గా నియమితులైన చంద్రగిరి మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు చిత్తూరు శాసనసభ్యులు గురుజాల జగన్మోహన్ నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయంగా మీరు అందిస్తున్న సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలని డిసిఎంఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు అన్నారు. డిసిఎంఎస్ చైర్మన్ గా నియమితులైన పల్లినేని తెలుగు దేశం పార్టీ నాయకులు తో కలిసి చిత్తూరు ఎంఎల్ఏ జగన్మోహన్ నాయుడు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేసి డిసిఎంఎస్ చైర్మన్ గా సమర్థవంతమైన సేవలను అందించడంలో మా శాసనసభ్యులు పులివర్తి నానితో పాటు మీ దిశానిర్దేశం తప్పసరి అని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గంతో ప్రత్యేక అనుబంధం కలిగిన ఆయన పల్లినేనితో సహ మండలం నుండి ఆయనను కలిసేందుకు విచ్చేసిన టిడిపి నాయకులను పేరుపేరునా ఆత్మీయంగా పలకరించారు. ఈ క్రమంలో పలు అంశాలపై చర్చించుకుని, కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయ డంలో పరస్పర సహకారంతో సమర్థవంతంగా పనిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్ బాషా, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, తుడా మాజీ డైరెక్టర్ ఏజి పల్లి బాల, తెలుగుయువత మండల అధ్యక్షుడు రాజులగారి వినోద్ కుమార్ రెడ్డి, నాయకులు సక్కూరు ధనంజయ రెడ్డి, గాలి సతీష్, చెంచయ్య, రమేష్, లోకాద్రి నాయుడు, మేడసాని కుమార్, లోక, తదితరులు పాల్గొన్నారు.

రుతుస్రావంపై కిశోర బాలికలకు అవగాహన

విశాలాంధ్ర –సూళ్లూరుపేట. సూళ్లూరుపేట పట్టణంలోని ఎర్రబాలెం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఋతుస్రావంపై కిశోర బాలికలకు అవగాహ న కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్ మనుషా సింగ్ మాట్లాడుతూ వేసవికాలంలో కిశోర బాలికలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఋతుస్రావం జరిగిన సమయంలో కుటుంబంలో తల్లికి తెలియజేసి ఆమె సూచనల మేర జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు . రుతుస్రావం సమయంలో పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ అధికారి యు. భవాని అంగన్వాడీ కార్యకర్త కొండారి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో నూతన గృహాలకు శ్రీకారం

విశాలాంధ్ర – గూడూరు : తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు సునీల్ కుమార్ సూచనల మేరకు తిరుపతి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులైన ఏసు పాకు పెంచలయ్య, డివిజన్ అట్రాసిటీ సభ్యులైన రావూరు సురేంద్ర అభ్యర్థన మేరకు గత ఫిబ్రవరిలో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో గాంధీనగర్ లోని 19 83, 19 85 సంవత్సరములలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాంలో ఎన్టీఆర్ గృహాలు నిర్మించడం జరిగింది ఇవి పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయి వీటి స్థానంలో పి.ఎం. ఏ. వై పథకం కింద క్రొత్త కాలనీలు మంజూరు చేయాలని గత మీటింగులో పెంచలయ్య కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. వారు వెంటనే స్పందించి సంబంధిత గూడూరు హౌసింగ్ డిఇ, ఏ. ఈ, వర్క్ ఇన్స్పెక్టర్ ద్వారా గాంధీ నగర్ లో అర్హులైన వారిని సర్వే చేసి జాబితా తయారు చేయడం జరిగింది. పాత ఇళ్ళను తొలగించి తొందర్లో ఎస్సీ ఎస్టీ బీసీ కులాల అందరికీ కొత్త కాలనీలు మంజూరు చేస్తామని డి.ఈ తెలియజేశారు.

అగ్నిప్రమాదం బాధితులకు చేయూత

విశాలాంధ్ర–చిల్లకూరు: మండలపరిధిలోని బల్లవోలు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో పిట్ల నాగబ హిషణం సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన విషయం తెలిసిందే. తాహశీల్దారు శ్రీనివాసులు మంగళ వారం గ్రామానికి విచ్చేసి భాధితులను ఓదార్చారు. తక్షణ సాయంగా 5 వేల రూపాయల నగదును నాగభూషణం కు అందచేసారు. ఉపసర్పంచ్ దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి సహకారంతో బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, దుప్పట్లు తదితర వస్తువులను భాధితులకు ఇవ్వడం జరిగింది. త్వరలో పక్కా గ్రుహం మంజూరు చేస్తామని, అలాగే కుటుంబసభ్యులకు సంబంధించిన ఆధార్ కార్డులు మరియు రేషన్ కార్డులను కొత్తవి సాధ్యమైనంత త్వరగా వచ్చే విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గంగ జాతర ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర -తిరుపతి : తాతయ్య గుంట గంగమ్మ జాతర సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం వివిధ శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లు, ఆలయంలో భక్తుల దర్శనానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చే మార్గంలో ఇబ్బందులు కలగకుండా మార్కింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని మార్గాల్లో తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పొంగళ్ళు పెట్టే ప్రాంతాల్లో అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని అన్నారు. భక్తులకు త్రాగునీరు అందేలా పలు చోట్ల కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర సమయంలో భక్తులు సమన్వయంతో వ్యవహరించాలని, వృద్ధులు, పిల్లలు పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని భక్తులకు సూచించారు. ఆలయంలో ప్రదక్షిణలు చేసే సమయంలో, దర్శనానికి వెళ్ళే మార్గంలో ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రు ద్రకోటి సదాశివం, డి ఎస్పీ భక్తవత్సలం, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, ఈ.ఈ.లు తులసి కుమార్, రవీంద్ర, ఆలయ ఈ.ఓ. జయకుమార్, డీసీపీ మహాపాత్ర , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి మెట్టు మార్గంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

- టిటిడి ఈవో జె. శ్యామల రావు.

విశాలాంధ్ర - చంద్రగిరి: తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తులకు శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఈవో జె. శ్యామలరావు తెలిపారు. కాలినడకన వెళ్లే మార్గంలో టోకెన్లు పొందేందుకు భక్తులు అసౌకర్యానికి గురౌతున్నట్లు తెలియడంతో టిటిడి అదనపు సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మంలతో కలిసి ఆయన మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీవారి మెట్టు మార్గంలో టోకెన్లు పొందడానికి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఆటోవాలాల నుండి సరైన సహకారం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను ఆటోవాలాలు స్వప్రయోజనాలకు వాడుకుంటున్నట్లు, భక్తుల నుండి విచ్చలవిడిగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు శాశ్వత పరిష్కార మార్గం దిశగా చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు. భక్తులకు టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించుకుని మరింత మెరుగైన పటిష్టమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తిరుపతి నుండి శ్రీవారి మెట్టు మార్గం వరకు బస్సుల సంఖ్య పెంచడాన్ని మరియు టోకన్ల జారీ కౌంటర్లను పెంచే అంశాలను పరిశీలిస్తామన్నారు. భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి పటిష్ట సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి సీఈ సత్యనారాయణ, ఎస్ ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, టిటిడి డిప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు టిటిడి పాలక మండలి అత్యవసర సమావేశం

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సమావేశం రేపు అనగా బుధవారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవన్లో జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు అత్యవసరంగా బోర్డు సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సమాచారం. తిరుపతిలోని అలిపిరి ప్రాంతంలో ముంతాజ్ హోటల్కు కేటాయించిన స్థలాన్ని రద్దుచేసి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించేందుకు పాలకమండలిలో ప్రధాన అజెండాగా చేర్చనున్నారు. ప్రధాన రహదారికి అటువైపునున్న 20 ఎకరాల స్థలాన్ని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతోపాటుగా శ్రీవారి భక్తుల సౌకర్యార్థం తిరుపతి రైల్వే స్టేషన్ ఆర్టిసి బస్టాండ్ ల నుండి శ్రీవారి మెట్టు మార్గానికి ఉచితంగా టీటీడీ ఎలక్ట్రికల్ బస్సులను నడిపేందుకు నిర్ణయించిన నేపథ్యంలో సుమారు 20 ఎలక్ట్రికల్ బస్సులను టిటిడి కి తెప్పించేందుకు పాలకమండలిలో ఆమోదం తెలుపనున్నారు. దీంతోపాటు మరో రెండు అంశాలను అజెండాగా సమావేశంలో చర్చించేందుకు వెంటనే సమావేశానికి హాజరు కావలసిందిగా టిటిడి పాలకమండలి సభ్యులకు అత్యవసర సమాచారం అందించారు. తిరుమలకు రావడానికి వీలు లేని పరిస్థితుల్లో పాలకమండలి సభ్యులు ఆన్లైన్ జూమ్ విధానంలో పాలకమండలి సమావేశంలో పాల్గొనాలని సూచించారు. ఈనెల 8వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం కానున్న సందర్భంగా టిటిడి బోర్డు ప్రధాన అంశాలపై క్యాబినెట్లో చర్చించాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో ఈ అత్యవసర పాలకమండలి సమావేశంలో ఆమోదముద్ర వేయనున్నారు.

అర్హత కలిగిన సంగీత నృత్య వాయిద్య కళాకారులకు

ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి : రాష్ట్రంలో అర్హత కలిగిన సంగీత నృత్య (కూచిపూడి భరతనాట్యం) వాయిద్య కళాకారులకు ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణకి సంగీత నృత్య వైద్య కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళమని అభ్యర్థిస్తూ ఆయనకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ తిరుపతిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర మ్యూజికల్ కాలేజీలో వీ.ూ,దీ.ూ (నవస్త్రతీవవ) ,ఎఅజూశ్రీశీఝ విద్యను పూర్తి చేసుకున్న మరియు ఇతర జిల్లా లలో ప్రభుత్వ కళాశాలల లో సర్టిఫికెట్, డిప్లొమా పూర్తి చేసుకున్న సంగీత,నృత్యం (కూచిపూడి ,భరతనాట్యం) వాయిద్య కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడం దారుణం అన్నారు. ,ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా విడుదల చేసినటువంటి డీఎస్సీ నోటిఫికేషన్ నందు సంగీతం నృత్యం వాయిద్యం విభాగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం లో పూర్తిగా విస్మరించారు. సమాజానికి చైతన్యవంతమైన కళలను ఆదరించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని మన సంస్కృతి సాంప్రదాయాలను కళల ద్వారానే కాపాడుకోగలమన్న విషయం అందరికీ విధితమే, అయినా ప్రభుత్వాలు ఎందుకు కళాకారులను విస్మరిస్తున్నారని ప్రశ్నించారు. స్పెషల్ ద్వారా అయినా సంగీత కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య కళాశాలకు యూనివర్సిటీ స్థాయి హోదా కల్పించాలని కోరారు. ప్రభుత్వం వారు నిర్వహించే సెట్విన్ కార్యక్రమాలలో కూడా సంగీతం నృత్య వాయిద్య విభాగాలను రద్దు చేయడం దురదృష్ట కరమన్నారు . అలాగే డీఎస్సీ నందు ఖాళీగా ఉన్న సంగీతం నృత్య వాయిద్య పోస్టులను ఎం ఈ ఓ 2 పోస్టులు గా మార్చేసి కళాకారుల కు కడుపుకోత మిగిల్చడం ప్రభుత్వం కు మంచిది కాదన్నారు. పాఠశాల స్థాయి నుంచి కళాశాల మరియు యూనివర్సిటీ స్థాయి వరకు సంగీత నృత్యం వాయిద్య విభాగాలు ను ఏర్పాటు చేసి వాటిని ఒక సబ్జెక్ట్ గా పెట్టి కళలను ఆదరించాలని, వాటిని పోషించాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యం లో ఉద్యమాలకు శ్రీకారం చుట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందిస్తూ కళ లను బతికించుకోవలసిన కళాకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని మీ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తానని అలాగే మీరు చేసే పోరాటంలో మీకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంగీత కళాకారుల సంఘం నాయకులు పవన్ సిపిఐ జిల్లా కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జె నాగరాజు హరినాథ్, కే రాధాకృష్ణ పద్మనాభ రెడ్డి, మహేంద్ర, అల్లాబక్షు, విజయ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి

-ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అభివృద్ధి ప్రదాత అని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అన్నారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మూడవ వర్ధంతిని పురస్కరించుకుని ఊరందూరు వద్ద ఉన్న సమాధి వద్ద బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలసి... తన తండ్రికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తయ తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తన హయాంలో శ్రీకాళహస్తిని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఎపుడూ ప్రజలు, నియోజకవర్గ అభివృద్ధి గురించి మాత్రమే ఆలోచించే వారన్నారు. తాను కూడా తన తండ్రి బాటలో నడిచి... శ్రీకాళహస్తిని అబివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. తన తండ్రి ఆశయాలు నెరవేర్చడమే తన కర్తవ్యమని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డును సందర్శించిన

స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కృష్ణబాబు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు మార్కెట్ యార్డును రాష్ట అరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇన్చార్జి ఆఫీసర్ ఎం.టి కృష్ణబాబు, కమీషనర్ వీర పాండ్యన్తో కలిసి మంగళవారం వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. ముందుగా మార్కెట్ యార్డు లోని మామిడి ఎగుమతి కేంద్రాన్ని తనీఖీ చేసిన ఆయన అక్కడ వేపర్ హీట ట్రీట్మెంట్ ద్వారా జరుగుతున్న మామిడికాయల క్లీనింగ్, కూలింగ్, గ్రేడింగ్, ప్యాకింగ్ విధాలను నిశితంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్తో కలసి పరిశీలించారు. వేపర్ హీట్ ట్రీట్మెంట్ ప్రాసెసింగ్ తర్వాత మామిడికాయలను నెదర్లాండ్, జర్మనీ, యూకే, న్యూజిలాండ్, సౌత్ కొరియా, ఇటలీ, జపాన్, సింగపూర్ వంటి దేశాలకు ఎగుమతి చేయడం జరుగుతోందని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆయనకు వివరించారు. వివరాలను జిల్లా ఉద్యానవనశాఖ అధికారి దశరథరామిరెడ్డి ద్వారా తెలుసుకున్న ఆయన అక్కడ జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. మామిడిని మాత్రమే కాకుండా అన్ని రకాల సీజనల్ ఫ్రూట్స్ను విదేశాలకు ఎగుమతి చేసేలా ప్యాక్ హౌస్ను ఆధునీకరించాలని, భవిష్యత్తులో మామిడి ఎగుమతుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని అక్కడి వారికి సూచించారు. అనంతరం మార్కెట్ యార్డు ఆవరణలో జరిగే వ్యాపారాలను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, ఆర్డీఓ రామ్మోహన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి, జిల్లా నీటి సేద్య అధికారి సతీష్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్, డిసిహెచ్ ఆనందమూర్తి పాల్గొన్నారు.